# ఆదిలాబాద్ సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు 05

★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్







## భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం



**- భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంపై అవగాహన సదస్సు- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్.**

భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంపై అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచం పాడ్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేలా ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల వేగవంతమైన పరిష్కారానికి ఇది దోహదపడుతుందన్నారు. రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. భూ వివాదాల విషయంలో అప్పీల్ ప్రక్రియ ఉచిత న్యాయసహాయంతోపాటు,ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసే వెసులుబాటు ఉంటుందని తెలిపారు.

( మిగితా. 2లో )

## ఇటిక్యాల చెరువు పరిరక్షణకై వినతి పత్రం

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:**

ఇటిక్యాల చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల హద్దులు నిర్ణయించి చెరువును పరిరక్షించాలని గురువారం మంచిర్యాల కలెక్టర్ కుమార్



దీపక్ కు చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి మాట్లాడుతూ ఈ చెరువుపై సుమారుగా 500 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, ఇప్పటికీ 4గురు కలెక్టర్లు మారిన మాకు న్యాయం చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజులు గడిచే కొద్ది చెరువు మాయమయ్యేలా ఉందని తమరైన మాకు న్యాయం జరిగేలా చూడాలి అంటూ ప్రాధేయపడ్డాడు. కలెక్టర్ స్పందిస్తూ చాలా రోజులుగా మా నోటీసులో ఉంది. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో తో కూడా చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నాను. సాధ్యమైనంత వరకు అన్ని విధాలా మీకు న్యాయం జరిగేలా చూస్తాను. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఎఫ్ టీ ఎల్ హద్దులు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## భూభారతి ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారం



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**వాంకిడి, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా హక్కులు, భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతాయని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ఈ చట్టం వల్ల నిజమైన భూమి యజమానికి న్యాయం జరుగుతుందని తెలిపారు.

( మిగితా.. 2లో )

## ఎల్.ఆర్. ఎస్. రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్17,సూర్య మేజర్ న్యూస్ :**

ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా లే-అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు




కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో ఎల్. ఆర్. ఎస్. రుసుము వసూలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్దిదారులు ఈ నెల 30వ తేదీ లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ అందజేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు రుసుము వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్దిదారుల నుండి ఎల్.ఆర్.ఎస్. రుసుము వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు రుసుము పూర్తి స్థాయిలో చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రుసుము వసూలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్(భీంపూర్),సూర్య మేజర్ న్యూస్**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పర్చిన భూభారతి చట్టం అమలు పై జిల్లాలోని భీంపూర్ మండలంలో గురువారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారు. ముందుగా జయ జయ హే తెలంగాణ పాటతో జిల్లా కలెక్టర్ సదస్సును ప్రారంభించగా, కార్యక్రమంలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై తహసిల్దార్ నలంద ప్రియ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పలువురు రైతులు భూ భారతి చట్టంపై సందేహాలను కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లగా, తహసిల్దార్ వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం గ్రామస్తులు, రైతులకు అందరికీ తెలుసుండాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేశన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, భూమి హక్కులు ఏవిదంగా సంక్రమించినది, మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు, పాసుపుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్






వ్యవస్థ, భూదార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ్ రెవెన్యు రికార్డుల నిర్వహణ, మోసపూరితనంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారాలు ఉంటాయని అన్నారు. భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టంను రైతులు, ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, తహసిల్దార్ నలద ప్రియ, ప్రత్యేక అధికారి కిసాన్, డి ఏ ఓ శ్రీదర్ స్వామి, మండల కన్వీనర్ అశోక్, మాజీ సర్పంచ్ లింబాజి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


# పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో 2024-25 యాసంగి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైస్ మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న బియ్యంకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లకు గతంలో కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలకు సంబంధించి పాత బకాయిలు లేకుండా పూర్తి చేయాలని, బ్యాంక్ గ్యారంటీలు వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో ఈ సీజన్లో ధాన్యం కేటాయించడం జరుగదని తెలిపారు. ధాన్యం దిగుమతి ఎలాంటి కోతలు లేకుండా చేయాలని తెలిపారు. రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# కన్నయ్య చనిపోయి 14 రోజులు గడిచినా ఇప్పటివరకు ఏ అధికారి స్పందించకపోవడం దుర్మార్గం

**- జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**వేమనపల్లి ,సూర్య.మేజర్ న్యూస్**
మండలం మంగెనపల్లి గ్రామం ఆదివాసికి చెందిన నాయని కన్నయ్య పెత్తందారుల వేధింపుల వలన మరణించి 14 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కన్నయ్య కుటుంబానికి ఎలాంటి న్యాయం జరగలేదని గురువారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు ఈ సందర్భంగా వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నాయిని కన్నయ్య సంతాప సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మరణించిన కన్నయ్య అనే ఆదివాసి కుటుంబాన్ని అధికారులు, మరియు రాజకీయ నాయకులు చులకనగా చూస్తున్నారనీ అన్నారు మరణించిన కుటుంబాన్ని పరామర్శించకుండా చంపిన కుటుంబాన్ని పరామర్శించడం అంటే ఆదివాసుల ప్రాణాలు అంటే మీకు లెక్కలేదా ? అని ప్రశ్నించారు, కన్నయ్య కుటుంబానికి చెందిన సీలింగ్ పట్టాభిని ఎనగంటి చిన్నన్న కొడుకు హరీష్ అక్రమంగా పట్ట చేసుకుంటే ఎమ్మార్వో కి మరి ఎస్సై ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, కన్నయ్య మరణానికి కారకులైన ఏనగంటి చిన్నన్న తోపాటు వారి భార్య లక్ష్మీ పైన మరియు అక్రమంగా పట్ట చేసుకున్న హరీష్ పైన కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, కన్నయ్య కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా, మరియు తన భార్యకి ప్రభుత్వ ఉద్యోగం, ఆ కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఈ జిల్లా యంత్రాంగం కన్నయ్య కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకపోతే అన్ని ప్రభుత్వ కార్యాలయాలను మరియు ప్రజా ప్రతినిధుల ఇండ్లను కూడా ముట్టడించవలసి



ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పూసం సచిన్, బండారు రవికుమార్ మాట్లాడుతూ ఆదివాసుల భూములను అప్పనంగా కాజేస్తుంటే ఇక్కడున్న అధికారులు కబ్జాదారుల వైపే నిలబడుతూ ఆదివాసులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు, ఇప్పటికే ఆదివాసుల పట్టా భూములను పెత్తందారులు కాజేసిన ఆదివాసులను బెదిరించడం అక్రమ కేసుల పాలు చేయడం అన్నారు, ఆదివాసీల అన్న ఆదివాసి గుడాలన్న ఈ ప్రాంతంలోని అధికారులకు రాజకీయ నాయకులు కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా చేస్తున్నారు బుయ్యారం గ్రామానికి చెందిన మరమల బుచ్చయ్య అనే ఆదివాసి రైతుకు ఎన్టి రామారావు ప్రభుత్వ హయాంలో ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం పట్టా అందించింది ఆ భూమిని అక్కడ పెత్తందారి అక్రమంగా కబ్జా చేసి చివరికి బుచ్చయ్య కుటుంబం పైన ఏమి ఎరుగని పసిపిల్లల పైన కూడా పోలీస్ స్టేషన్లో కేసు పెట్టించడం చూస్తుంటే ఈ ప్రాంతంలోని పెత్తందారులు ఎంత రీతిలో తెగుతున్నారో అర్థమవుతుందన్నారు, ములకలపేట గ్రామంలో మెయిన్ రోడ్ నుండి ఒక కిలోమీటర్ లోపలికి ఆదివాసి కాలనీ ఉంటుంది. ఆ కాలనీకి ఇప్పటివరకు కూడా రోడ్డు సదుపాయం లేక, మరి ఆ కాలనీకి వెళ్లే మార్గంలో చెరువు ఉండడం వలన వర్షాకాల సమయంలో వరద తీవ్రతలో రాకపోకలు నిలిచిపోయి అ వరదలో కొట్టుకుపోయి మరణించే ప్రమాదం ఉంది ఇప్పటివరకు ఒక ఆదివాసి చనిపోయాడు కానీ 50 కుటుంబాలు ఉన్న ఆదివాసి కాలనీకి కనీస రోడ్ సౌకర్యం కూడా కల్పించకపోవడం దుర్మార్గమని అన్నాడు, కోటపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివాసులకు రావలసిన త్రాగునీటి పైపులైనుకు కన్నాలు వేసి ఆదివాసులకు ప్రాథమిక అందించకుండా అక్కడ బీసీలు చేస్తున్నారు ఇప్పటికి అనేకసార్లు ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించడం లేదంటే ఆదివాసుల పైన అధికారులకు కూడా ఏ రకమైన ధోరణితో వ్యవహరిస్తున్నారు అర్థమవుతుందన్నారు, ఇకనుండి ఆదివాసీల మీద మీ ఆటలు తెల్లవారి అంటూ ఆదివాసుల జోలికి వస్తే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ళ ఆశయ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోట శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాగాల రాజన్న , ఎర్మ పున్నం, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, ఐద్వా జిల్లా కార్యదర్శి సామల ఉమారాణి, ఆదివాసి నాయకులు మల్లేశ్వరి, అబ్దుల్లా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ప్రసాదు, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడంక చందు, సిఐటి జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ఆదివాసి నాయకులు చెడం సమ్మక్క, కిసాన్ మిత్ర జిల్లా కోఆర్డినేటర్ సిడం రమేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డోర్కే మోహన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరిగెల మహేష్, ఐఆర్పిపి రాష్ట్ర నాయకులు జయరావు, మరియు ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం - భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంపై అవగాహన సదస్సు- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...
భూధార్ కార్డుల రూపంలో రైతులకు భూముల వివరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో లేని



సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ, సాదా బైనామాల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో రైతులకు వివరించారు. అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారం - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి..
ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూ



సమస్యల పరిష్కారంలో అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై రాజస్వ మండల అధికారికి అప్పీలు చేసుకోవచ్చని, రాజస్వ మండల అధికారి జారీ చేసిన ఆర్డర్ పై కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులుబాటు తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ధరణి పోర్టల్ లో ఈ అవకాశం లేదని, విరాసత్ పట్టా మార్పిడి పై సంబంధిత పట్టాదారులకు నోటీసులు జారీ చేసే విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. కొనుగోలు, దానం,తనఖా,పాలు పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులలో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని, ఈ ప్రక్రియ ఒకేరోజులో పూర్తి అయ్యే విధంగా చట్టంలో పొందుపరిచారని తెలిపారు. భూభారతిలో చాలా సులభమైన మాడ్యూల్ తీసుకురావడం జరిగిందని, ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి రైతు భూభారతి చట్టంలోని హక్కులు, అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి - ఎంపిడివో ప్రవీణ్ కుమార్

**వాంకిడి ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్**
వాంకిడి: ఎండలు పెరుగుతున్న దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మిషన్ భగీరథ సరఫర జరిగేలా చూసుకోవాలని, లీకేజీలు ఏర్పాడితే నిర్లక్ష్యం చేయకుండా మరమ్మతులు జరిగేలా చూసుకోవాలని అన్నారు. ఏమైనా ఇతర సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉనాధి హామీ పనుల్లో వేదం పెంచాలని అన్నారు. ప్రతీ జాబ్ కార్డు దారునికి పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఖాజా అజీజుద్దిన్, ఆర్ డబ్ల్యూస్ ఏఈ శైలేందర్, ఏపీవో శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



### పిఎంజెజెవై బీమా పథకాన్ని

# ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

**భైంసా రూరల్,ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన అరకల శంకర్ అనారోగ్య కారణంతో ఇటీవలే మరణించడం జరిగింది.ఆయన వానల్ పాడ్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 436 రూపాయలతో



పిఎంజెజెవై బీమా పథకాన్ని దరఖాస్తు చేసుకోవడం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మరణానంతరం మంజూరైన 2లక్షల రూపాయలు చెక్కును అతని కూతురు అరకల అంకితకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అంజా చారి మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు పిఎంజెజెవై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అకౌంటెంట్ దేవి,క్యాషియర్ రవి,బ్యాంక్ అటెండర్ చిన్నయ్య,మాటేగాం గ్రామ వివోఏ మార్కంటి హన్మండ్లు,మాటేగాం గ్రామ మాజీ సర్పంచ్ అరకల విజయకుమార్,తదితరులు ఉన్నారు.

# భూభారతి చట్టంతో ప్రజల భూసమస్యల శాశ్వత పరిష్కారం

**- రైతు వేదికలో భూభారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై అవగాహన సదస్సు - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్.**

భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్‌లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ ఉన్నత అధికారులు, భూ చట్టాల, న్యాయ నిపుణులు ఎంతో కాలం కసరత్తు చేసిన తర్వాత భూభారతి చట్టం రూపు







దాల్చిందని తెలిపారు. సదస్సులో రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలపై వివరాలు తెలియజేసారు. మండలానికి చెందిన రైతుల నుండి భూసంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్ష నిర్వహించారు. కొత్త చట్టంతో తమ సమస్యలు తొలగిపోతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.తదనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించి, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జాబితాను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డు గదిని తనిఖీ చేసి అన్ని రకాల రిజిస్టర్లు సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వ్యవసాయ అధికారి సంధ్యారాణి, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో వంట గ్యాస్, పెట్రోల్ ధరలపై నిరసన

**- వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలి - ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ డిమాండ్**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరచుకోవాలని బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబాల మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు చేసింది శూన్యం, ప్రచారం చేసుకునేది 100 శాతం, అమలు చేసేది 10 శాతం మాత్రమేనని, ఇది మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో భాగమేనని, దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందనీ, ఈ సంక్షోభాన్ని కార్మికులు ప్రజలపై, పోవడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వలు ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలనే అమలుకు పూనుకున్నది. ఈ 10 ఏండ్ల కాలంలో ఎన్ డి ఏ సర్కారు ప్రభుత్వ పరిశ్రమల మూసివేత, వాటాల విక్రాయం, స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చి పెట్టడమే పనిగా పెట్టుకుని, దీనినే అభివృద్ధిగా



చెప్పుకుంటున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న విధానాలన్నీ ప్రజల కోసమే మరి బుకాయిస్తుంది. దీనిలో భాగంగా రైల్వే రక్షణ బీమా విమాన సహజ వాయువు బ్యాంకింగ్ లాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో వాటాలు పెట్టుబడులు ఉపసంహరించుకొని విదేశీ స్వదేశీ పెట్టుబడుదారులకు అవకాశాలు కల్పించి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు లాభాల్లో నడుస్తున్న కీలక రంగమైన బొగ్గు పరిశ్రమలో 100 శాతం విదేశీ స్వదేశీ పెట్టుబడుదారులకు తలుపులు తెరుస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడం దుర్మార్గమైన చర్య, గత యూపీఏ 2 ప్రభుత్వం 243 బొగ్గు బ్లాకులను క్యాప్టివ్ మనిషిగా వేలం ద్వారా బడా పెట్టుబడిదారీ కంపెనీలకు అప్పగించినప్పుడు నీతులు వల్లించిన ఎన్ డి ఏ ప్రతిపక్షం ఇప్పుడు ఏకంగా 100 శాతం అంటే బొగ్గు రంగాన్ని విదేశీ స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు తెగనమ్ముకునే కుట్ర తప్ప మరొకటి కాదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. రేపు దిగిపోయేటోళ్లకు డిపెండెంట్ ఉద్యోగాలు, నూతన భూగర్భ గనులు, లక్ష ఉద్యోగాలు, సొంత ఇంటి కల, మెడికల్ కళాశాల, సర్వీస్ తో నిమిత్తం లేకుండా మెడికల్ ఇన్ వాలిడేషన్, కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ, హై పవర్ కమిటీ వేతనాలు, ఐటి రద్దు, హెూల్ కారిడార్ బొగ్గు ఆదరిత పరిశ్రమలు లాంటి అనేక హామీలతో అరి చేతిలో వైకుంఠాన్ని చూపారు.సామాన్య ప్రజలు జీవించడానికి కొనుగోలు చేసుకోవడానికి వీలు లేకుండా కేంద్ర ప్రభుత్వం తాను ఇష్టం వచ్చిన విధంగా నిత్యవసర సరుకుల ధరలతో పాటు పెంచివేసింది. దీని ద్వారా సామాన్య పేద ప్రజలు రోడ్డుపైన పడవలసిన పరిస్థితి ఏర్పడ్డది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే ఉపసంహరించుకొని పేద ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉంది. లేని పక్షంలో ప్రజలు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వాన్ని క్షమించబోరని, తగిన గుణపాఠం చెప్తారని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నం శంకర్, బంక నారాయణ, వెంకటేశ్వర గౌడ్, మాణిక్, యాదగిరి, మల్లయ్య, కనకరాజు, సునీత, లలిత తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తప్పవు ఇచ్చోడ సీఐ భీమేష్.

**గుడిహత్నూర్ ఏప్రిల్ 17 మేజర్ సూర్య న్యూస్:**గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 64/25తో కేసు నమోదు.సోషల్ మీడియాలో ఆయుధాలు, కత్తులు, తల్వార్లతో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు. గత రాత్రి గుడిహత్నూర్ మండలం నందు మహంకాళి ఆలయం వద్ద సునీల్ తరుణ్ అనే వ్యక్తుల పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇద్దరు వ్యక్తులు వెంకట్, నరేష్ అనే వ్యక్తులు తల్వార్లతో సోషల్ మీడియాలో పోస్టులను పెట్టడం జరిగింది, ఈ తల్వార్ తో దిగిన ఫోటోలు ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా ఉన్నందున గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు వీరిద్దరిపై క్రైమ్ నెంబర్ 64/25 తో సెక్షన్ 25(1)(ఏ) ఆమ్స్ యాక్ట్, 351 (2) బిఎన్ఎస్, 67 ఆఫ్ ఐ టి యాక్ట్ సెక్షన్ల కింద కేసును నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరు కత్తులతో తల్వార్లతో ఫోటోలు దిగి వాట్సాప్ నందు స్టేటస్ పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ సీఐ ఈ భీమేష్ తెలియజేశారు. ఇలాంటి దుశ్చర్యలను ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, అదేవిధంగా సర్కిల్ పరిధిలో ఎవరైనా కత్తులతో గాని ఆయుధాలతో గాని తల్వార్లతో గాని ఫోటోలు దిగి సోషల్ మీడియా నందు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇలాంటి దృశ్యాలకు పాల్పడకుండా యువత ను తల్లిదండ్రులు కనిపెడుతూ ఉండాలని సూచించారు.

### అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో

# అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ డే

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణ కేంద్రం లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గురువారం అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక బైపాస్ రోడ్ లోఅల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో,గోదావరి రోడ్లో గల అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో నిర్వహించిన యూకేజీ విద్యార్థులకు పట్టాల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రాథమిక దశ నుండే




విద్యార్థులకు పలు విషయాల పట్ల సంపూర్ణంగా అవగాహన కల్పించాలని అన్నారు.వాటిలో పట్టు సాధించడానికి వివిధ రకాల కార్యక్రమాలను వినోదాత్మకంగా జ్ఞానం పెంచే విధంగా నిర్వహించాలని అన్నారు.వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి చేయాలని కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పిల్లలకు కావలసినటువంటి వనరులను కల్పించి, ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని వేళల్లో సహకారం అందించాలని కోరారు. పిల్లలు ముందంజలో నిలబడేందుకు సహకరించి,సమాజ అభివృద్ధికి బాసటగా ఉండాలని సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని పెంపొందించాలని అన్నారు.దీని ద్వారా వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు. పాఠశాల ప్రణాళికలో భాగంగా ప్రతి సంవత్సరం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలని ప్రధాన చేయడం ఒక గొప్ప ఆనవాయితీ అన్నారు. ప్రతి సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో మా విద్యాసంస్థల్లో అవలంబించడం మా విద్యా విధానానికి నిదర్శనం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. యూకేజీ విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ పట్టాలు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో బ్రాంచిల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాయమై పోతున్న

# పక్షులు

### - ఊరపిచుకలు, ఇంకా అనేక రకాల పక్షులు



**భీమిని,సూర్య మేజర్ న్యూస్**

ఒక్కప్పుడు పల్లెలలో అనేక రకాల పక్షులు కనిపించేవి, కనువిందు చేసేవి ఇప్పుడు ఎన్నో పక్షి జాతులు మాయమై పోతున్నాయి, ఊర పిచ్చుకలు, వడ్రంగి పిట్టలు, కంజులు, పూరేళ్ళు,రామ చిలుకలు, గొరెంకలు, గువ్వలు, గద్దలు, కొంగలు, కాకులు, పావురాలు, పాలపిట్టలు ఇంకా ఎన్నో అవన్నీ ఇప్పుడు లేవు, వీటిలో పిచ్చుకలది ప్రత్యేక స్థానం. ఒకప్పుడు ఇంటి గుమ్మంలో ఇంటి పెరట్లో పంట పొలాల్లో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ.. సందడి చేసే పిచ్చుకలు కాల క్రమేణాకనుమరుగవుతున్నాయి. మానవ జీవితాల్లో మమేకమై గ్రామాలు, పట్టణాలు ఇలా ఎక్కడ పడితే అక్కడ కనిపించి కనువిందు చేసే పిచ్చుకలు

ఇప్పుడు కనుమరుగయ్యాయి. పర్యావరణానికి మేలుచేసే పిచ్చుకలు మానవుడి జీవన వైవిధ్యంలో పెరుగుతున్న రసాయనిక ఎరువుల వాడకం వాతవరణంలో సంభవిస్తున్న పెనుమార్పులు పెరుగుతున్న రేడియోషన్ ప్రభావంతో ఊరపిచ్చుకలు, పక్షులు తమ ఉనికిని కోల్పోతు కనుమరుగవుతున్నాయి.

పర్యావరణానికి మేలు చేసే ఊరపిచ్చుకలు కనుమరుగవడం మానవజాతి మనుగడకు పెను ప్రమాదమని జీవ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వేసవి కాలం వచ్చిందంటే చాలు వాటి ఆకలి దప్పికలను తీర్చేందుకు ఇళ్ల గుమ్మాలకు వరి గింజలను కట్టి మట్టి చిప్పల్లో చల్లని నీరును పోసి వాటిని ఆహ్వానించేవారు. ఇప్పుడు పంటపోలాల్లో విచ్చలవిడిగా పురుగుమందుల వాడకం, చెట్ల నరికివేత ఇందన కాలుష్యం, వాహనాల రద్దీ, సెల్ ఫోన్ టవర్స్ వల్ల వచ్చే రేడియేషన్ తో తట్టుకోలేక పిట్టలు నేల రాలుతున్నాయి.పక్షులు మనుగడకు పెను ప్రమాదకరంగా మారింది,కు అంతరిస్తున్న పల్లె వాతావరణం, మాయమైన ఇంటి పెరళ్లు.. పెరిగిపోతున్న పట్టణీకరణ, నగరీకరణతో పక్షులు గూళ్ల పెట్టుకోవడానికి అవకాశం లేకపోవడం. వంట పొలాల్లో పురుగు నివారణకు వినియోగిస్తున్న విషపూరిత రసాయన మందులు సైతం వాటి ప్రాణాలు హరిస్తున్నాయి అని పక్షి ప్రేమికులు అంటున్నారు.

## పోడు రైతులను అటవీ అధికారులు వేధిస్తున్నారు : అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకి ఫిర్యాదు చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం రాష్ట్ర అటవీ మరియు



పర్యావరణ శాఖా మంత్రి కొండ సురేఖని కలిసి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.అటవీ అధికారులు పోడు రైతులను బెదిరింపులకు గురిచేసి వారి జీవన ఆధారాన్ని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కి వివరించారు.మంత్రి వెంటనే (పి సి సి ఎఫ్ )ప్రిన్సిపల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డోబ్రియల్ కి ఆదేశాలిస్తూ అటవీ అధికారులు పోడు రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. అనంతరం తునికాకు సేకరణను కూడా అటవీ అధికారులు అడ్డుకొని గిరిజనులకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని, తునికాకు సేకరణను నిర్విఘ్నంగా కొనసాగించే ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరారు.సమావేశంలో ముథోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ పాల్గొన్నారు.

### మున్సిపల్ రికార్డులో

## యజమానులు పేర్లు సరి చెయ్యాలి

### - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) నాయకులు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.:**

మున్సిపల్ రికార్డుల్లో పేర్లు తప్పుగా నమోదు కావడంతో ఆస్తిపన్ను చెల్లిస్తున్న పట్టణంలోని ఇంటి యజమానుల వివరాలు రసీదులలో తప్పులు దొర్లుతున్నాయని, వాటిని సరిచేసి ఇంటి యజమానుల ఇబ్బందులను తొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి కోరారు. ఈ మేరకు గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల ఆస్తిపన్ను చెల్లించిన పిదప ఇచ్చే రసీదు చిట్టీలలో ఇంటి యజమానుల పేర్లు, ఇంటి పేర్లు తప్పులుగా నమోదు అవుతున్నాయని, తద్వార ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాతపూర్వకంగా ఇచ్చిన చిట్టీలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేవని, ఆన్ లైన్ చిట్టీలలో వివరాలు తప్పులుగా నమోదు అవుతున్నాయని అన్నారు. వెంటనే అదికారులు స్పందించి ఆన్ లైన్ ఆస్థి పన్ను చిట్టీలలో తప్పులు లేకుండా సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో గతంలో నివాసమున్న సింగరేణి కార్మికులు పదవీ విరమణ పొందిన వారు వారి ఆస్తులను అమ్ముకొని తమ స్వగ్రామాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి, అట్టి భూమిని కొనుగోలు చేసిన వారి పేర్లను మున్సిపల్ రికార్డులో నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ(ఎ) జిల్లా ఇంఛార్జి పులిపాక శ్రీనివాస్, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్, నాయకులు బొంగోని మైసయ్య, తుమ్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్తా సమ్మె ను జయప్రదం చేయండి.

### - ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి మేకల పోషమల్లు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్రంలోని మోడీ సర్కార్ 44 కార్మిక చట్టాలను మార్చి వేసి 4 లెబర్ కోడ్లుగా కుదించడానికి వ్యతిరేకంగా మే 20వ తేదిన సమ్మెను జయప్రదం చేయాలనీ ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి మేకల పోచమల్లు కోరారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కార్ స్వదేశి ముసుగులో విదేశీ జపం చేస్తుంది. ప్రభుత్వరంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు దేశ సంపద కట్టబెట్టడం ముమ్మటికి ప్రజా ద్రోహమే. 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలి. నష్టాల పేరుతొ మూసివేసిన పరిశ్రమలను ప్రారంభించాలి. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు బ్లాకుల వేలంను ఉపసంహారించుకోవాలని ఏ ఐ ఎఫ్ టి యు డిమాండ్ చేస్తుందని అన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించేందుకే గ్రాడ్యుయేషన్ డే

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:** విద్యార్థులను ప్రోత్సహించేందుకే గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు విశ్వశాంతి కరస్పాండెంట్ జక్కెన రమేష్, ప్రిన్సిపాల్ జహీదా బేగం అన్నారు. గురువారం విశ్వశాంతి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. వీటితో పాటు సైన్స్ ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకే గ్రాడ్యుయేషన్ డే. విద్యార్థులను ప్రోత్సహించేందుకే గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు విశ్వశాంతి కరస్పాండెంట్ జక్కెన రమేష్, ప్రిన్సిపాల్ జహీదా బేగం అన్నారు. గురువారం విశ్వశాంతి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. వీటితో పాటు సైన్స్ ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయితో ఉన్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు.

**నేరడిగొండ ఏప్రిల్ 17 సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని లింగట్ల గ్రామంలో వ్యక్తులు గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం ఖచ్చితమైన సమాచారం అందడంతో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జాల్ఫికర్ అహ్మద్ వారి సిబ్బందితో లింగట్ల గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. సాబ్లే రంజిత్ ,సాబ్లె సంజీవ్ అనే వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. రంజిత్ వద్ద ఒక 1008 గ్రాముల గంజాయి సబ్లే సంజీవ్ వద్ద 223 గ్రాముల గంజాయి ని పట్టుకున్నారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జాలి ఫికర్ అహ్మద్ తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మడం కొనడం చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.



## లక్ష్మణ్ చందా మండలంలోని ప్రముఖ పురోహితుడు గుండెపోటుతో మృతి

**లక్ష్మణ్ చందా, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పురోహితుడు పెరుమాండ్ల రమేష్ పంతులు గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని ప్రముఖ అష్టభుజ వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు అందిస్తూ ఎంతో పేరుగాంచారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఓదార్చారు. ఆయన అకాల మరణంతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు. అధిక సంఖ్యలో అభిమానులు అంతిమయాత్రలో పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## నాసా వారి అంతర్జాతీయ స్పేస్ సెటిల్మెంట్ కంటెస్టులో విద్యార్థుల ప్రతిభ

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకమైన అమెరికా స్పేస్



సెంటర్ నాసా నిర్వహించిన అంతర్జాతీయ స్పేస్ సెటిల్మెంట్ కంటెస్టులో కాగజ్నగర్ కు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రపంచ స్థాయిలో వారి ప్రాజెక్టుకు ప్రత్యేక బహుమతి రావడం హర్షనీయం. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీధర్, శ్రీవిద్య విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఏజీఎం అరవింద్ రెడ్డి సమన్వయకర్త జయరాజ్, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ స్రవంతి, డీన్ శ్రీనివాస్ గౌడ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో చలివేంద్రం ప్రారంభించిన పట్టణ సీఐ పల్నాటి రాజేంద్రప్రసాద్

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్ :** కాగజ్నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాల భారతి హై స్కూల్ 1996-97 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో చలివేంద్రంను కాగజ్నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్నాటి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిదులుగా, బి బి హెచ్ ఎస్ యాజమాన్యం, వసీమ్,గుల్లపెల్లి నాగేశ్వర్ రావు, రీయాసత్ అలీ వసీమ్,పంజాల రవి, బి బి హెచ్ ఎస్ 1996-97 స్నేహితులు ఈ కార్యక్రమలో భాగస్వామ్యం అయి ప్రారంభించించారు.



## వివాదాలకు తావు లేకుండా ఉండేందుకే భూ భారతి చట్టం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట,ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**
భూ సమస్యలను పరిష్కరించి ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఉండేందుకే చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని రైతు వేదికలో భూ భారతి చట్టం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టంతో ఒకే రోజు రిజిస్ట్రేషన్‌తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పిస్తున్నటు ఆయన వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు సంబంధిత భూమి సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తారని పేర్కొన్నారు. తహసీల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యుటేషన్ కోసం తిరగడం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని, పెండింగ్ సాదా బైనామా కూడా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్,ఆర్డిఓ శ్రీనివాసులు, ఏంఆర్‌వో. దిలీప్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ ఎండి ఆరిఫ్,జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రవి,యూత్ అధ్యక్షులు రాందేని వెంకటేష్ మండల అధ్యక్షులు పింగళి రమేష్,మాజీ కౌన్సలర్ రాందేని వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు,రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కరానికి భూ భారతి చట్టం

### - నిర్మల్ జిల్లా కలెక్టర్

**మామడ,ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**
భూ సమస్యల పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం మామడలో భూ భారతి చట్టంపై రైతులకు, ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు భీంరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఏవో సంధ్య, ఎంపీవో సాగర్ రెడ్డి ఉన్నారు.

## మామడ తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మామడ,ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**
మామడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డు రూం పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ రావు, డీటీ సంతోష్, సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మామడ,ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**
మామడ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ అశోక్ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్ఐని నాయకులు కోరారు. ఇందులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సల్కం శేఖర్, రెడ్డి నర్సారెడ్డి ఉన్నారు.

## పని వేళలు మార్చాలని 19 నుంచి సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమలకు పిలుపు

### - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్

**రామకృష్ణపూర్,ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలోని రామకృష్ణపూర్ ఎ-జోన్ లో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్టర్ కార్మికుల ద్వార సమావేశం గందం రవి అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఉక్కపోత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చడంలో అధికారులు ప్రాంతాల వారిగా వివక్షను చూపించడం సరికాదని, అలాగే వారికి ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సివిక్ కాంటాక్ట్ కార్మికులు అధికారుల, పర్మినెంట్ కార్మికుల కాలనీలను నిత్యం శుభ్రం చేయడంలో, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను కాపాడడంలో కీలక పాత్ర వ్యవహరిస్తున్న, ఆ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడడంలో మాత్రం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు . కార్మికులు ఈ ఎండల వల్ల శరీరాలు డిహైడ్రేషన్ బారిన పడుతూ, కండ్లు తిరగడం, వాంతులు చేసుకోవడం లాంటి పరిస్థితులు కూడా కార్మికులు ఎదుర్కొంటున్నారు. కొత్తగూడెంతో పాటు ఇతర ఏరియాలలో కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నప్పటికీ మందమర్రి డివిజన్లో మాత్రం అధికారులు అమలు చేయడంలో వివక్షను చూపిస్తున్నారు. అధికారులకు ఇప్పటికే సిఐటియుగా వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాలో అమలు చేసినప్పుడు, ఇక్కడి అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు. ఏరియాకు ఒకలాగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. వెంటనే అధికారులు స్పందించి సివిక్, ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులందరికీ ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను , పని స్థలాలలో త్రాగడానికి చల్లని మంచినీటిని సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల 19 నుంచి నిరసన కార్యక్రమాలు సైతం చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గందం రవి ఎస్సీ కేఎస్ సిఐటియు డివిజన్ అధ్యక్షుడు, పిల్లల రవీందర్, రాజేందర్, వెంకటేశ్వరరావు, అరుణ్, లక్ష్మి, శారధ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు

**కాసిపేట, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేది నుండి వచ్చే నెల 15వ తేది వరకు మండలంలోని అన్ని గ్రామంలోని పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందని, అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని పశువైద్యాధికారి సరిత సూచించారు. కార్యక్రమంలో భాగంగా గురువారం కోమటి చేను, దుబ్బగూడెం గ్రామంలో సుమారుగా 298 పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సంతోష్, రవీందర్,పశు యజమానులు,తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కరపత్రాలను ఆవిష్కరించిన ఎంఈఓ.

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:** మండలం లోని దౌడపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి హెలెన్ డారతి బడిబాట కప రత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. రాబోయే విద్యా సంవత్సరం లో చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు సతీష్, రాజ కుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లాండసాంగ్వి పంప్ హౌజ్ ను పరిశీలించిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ ఏప్రిల్ 17,సూర్య మేజర్ న్యూస్:** పట్టణానికి తాగునీరు అందించే కల్పతరువు లాండసాంగ్వి పంప్ హౌజ్ అని అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గతంలో 1987 లో కాంగ్రెస్ పార్టీ హయాంలో దీని నిర్మాణం జరిగి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చిందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్వహణా లోపంతో ప్రస్తుతం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. వెంటనే పంప్ హౌజ్ ను పునర్నిర్మించి భూగర్భజలాల లోతు పెంచి ఆదిలాబాద్ ప్రజల తాగునీటి సమస్యలను తీర్చాలని కోరారు. తమ పార్టీ కౌన్సిలర్లు నాయకులు ఇదే విషయమై నిధులు విడుదల కోసం జిల్లా కలెక్టర్ ను కలిసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,సంద నర్సింగ్,ఆవుల వెంకన్న, గంద్రత్ రాజన్న,భూమన్న,దర్శనాల లక్ష్మణ్,షేక్ ఇమ్రాన్,మున్సిపల్ కో. ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్ నాయకులు దొగ్గలి రాజేశ్వర్, బూర్ల శంకరయ్య,ఎం.ఏ షకీల్,దాసరి ఆశన్న,బొమ్మకంటి రమేష్,కొండూరి రవి,నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

### - డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్

**కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్**
పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను అకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.నిర్వహిస్తున్న విధుల పై ఎస్ఐ విజయ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిక తో విని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామం పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలతో స్నేహభావంగా ఉంటూ సేవలందించాలన్నారు.ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రతిఫలం దక్కుతుందని పేర్కొన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. వాంకిడి సీఐ సత్యనారాయణ, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలి

### - పౌర సరఫరాల అధికారికి ఫిర్యాదు చేసిన ఎంసిపిఐయు నాయకులు- 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారికి అదనపు చార్జీలు తీసుకోకుండా ఫ్రీగా డెలివరీ చేయాలి.

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల అధికారికి బెల్లంపల్లి పట్టణంలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారి పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కొన్ని రోజుల నుండి అరవింద గ్యాస్ ఏజెన్సీ వారు 3 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని, 877 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ 880 రూపాయలు తీసుకొని చిల్లర డబ్బులు మూడు రూపాయలు ఇవ్వటం లేదని, అదేవిధంగా ఇన్స్పెక్షన్ చేయకుండా గ్యాస్ పైపు, రెగ్యులేటర్ పేరిట 200 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, అదేవిధంగా ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ ఫ్రీగా డెలివరీ చేయవలసి ఉండగా ఫ్రీగా డెలివరీ చేయడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు రూపాయలే కావచ్చు కానీ అది లెక్క చేస్తే నెలలో కొన్ని లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారి పైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి పాల్గొనడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ అధికారులు

### - పొలంలో వరి బాగా ఆరిన తర్వాతే కోతలు చేపట్టాలి

**మందమర్రి, ఏప్రిల్ 17, సూర్య మేజర్ న్యూస్:** మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలోనీ వరి కొనుగోలు కేంద్రాన్ని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ గురువారం సందర్శించి మండలంలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పొలంలో వరి బాగా ఆరిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని సూచించారు. వరి ఆకులు పూర్తి స్థాయి పసుపు, ఎరుపు రంగు కలగలిసిన రంగులోకి మారినప్పుడు బాగా ఆరినట్లు గుర్తించి కోతలు చేపట్టాలని సూచించారు. వరి కోతల సమయంలో గింజల్లో తేమ శాతం 14 నుంచి 17 శాతం ఉండే విదంగా చూసుకోవాలని, హార్వెస్టర్ ఫ్యాన్ బ్లోయర్ వేగం 18 నుంచి 20 ఉంచినట్లైతే తాలు, తప్ప, పొల్లు లేని నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చుని, అప్పుడు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించిన పూర్తి మద్దతు ధర లభిస్తుందన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చే ముందు ప్రతి రైతు ఏఈఓ వద్ద పంట సాగు వివరాలను పోల్చి చూసుకోవాలని సరిపడా వివరాలు కొనుగోలు కేంద్రం వద్ద అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు, రైతులు ఫిరోజ్, ఎగుడ రాయమల్లు, లింగారెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.